# గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ (APERC) వారి సమక్షములో

## డోర్ నెం.11-4-660, 4వ అంతస్థు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500004.

## సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎపియస్‌పిడిసిఎల్)

### బహిరంగ ప్రకటన

1. ఇందుమూలంగా ఎపియస్‌పిడిసిఎల్ పరిధిలోని యావన్మందికి తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ యాజమాన్యంలోని డిస్ట్రిబ్యూషన్ మరియు రిటైల్ సప్లయి లైసెన్స్ నెం.15/2000 కలిగి ఉన్న పంపిణీ సంస్థ **"సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎపియస్‌పిడిసిఎల్)"**, 2017-18 ఆ॥సం॥రానికి రిటైల్ సప్లయి వ్యాపారమునకు గాను సమగ్ర ఆదాయ అవశ్యకత ప్రతిపాదనలను (ఎ.ఆర్.ఆర్) తేది.30.11.2016న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ (ఎపిఈఆర్‌సి)వారికి సమర్పించడమైనది. ఈ ప్రతిపాదనలను గౌరవనీయులైన కమీషను వారిచే ఓ.పి.నెం. 28/2016గా నమోదు చేయబడినది.
2. పైన 1వ పేరాలో పేర్కొన్న ప్రతిపాదనల ప్రతులు **చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్) "సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎపియస్‌పిడిసిఎల్)" ప్రధాన కార్యాలయం, డోర్ నెం.19-13-65/ఎ, శ్రీనివాసపురం, తిరుచానూర్ రోడ్డు, తిరుపతి- 517503 మరియు విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం మరియు కర్నూలు సర్కిల్‌లలో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం** వద్ద లభ్యమవుతాయి. ఆసక్తి గల వారు ఈ ఎ.ఆర్.ఆర్ ప్రతిపాదనలను కార్యాలయ పనివేళలలో ఉచితంగా పరిశీలించవచ్చు. ఈ ప్రతిపాదనలు డిస్ట్రిబ్యూషన్ కంపెనీ వారి వెబ్‌సైట్ **www.apspdcl.in** లో లభించును మరియు వీటిని **www.aperc.gov.in** వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చును. ప్రచురించబడిన తేదీ నుండి ప్రతి కాపీ ఒక్కొంటికి రూ.100/- (వ్యక్తిగతంగా నగదు రూపేనా లేదా అకౌంట్స్ ఆఫీసర్ / సిపిఆర్ / ఎపియస్‌పిడిసిఎల్, తిరుపతి వారి పేరున డిడి రూపేనా) చెల్లించిన మీదట ఈ ప్రతిపాదనలను పైన తెలిపిన కార్యాలయాల నుండి పొందవచ్చును. ఈ ఎ.ఆర్.ఆర్ ప్రతిపాదనల యొక్క సంక్షిప్త సమాచారం ప్రతులను ఇంగ్లీష్‌లో లేదా తెలుగులో ప్రతి ఒక్కొంటికి రూ.10/- (వ్యక్తిగతంగా నగదు రూపేనా లేదా అకౌంట్స్ ఆఫీసర్ / సిపిఆర్ / ఎపియస్‌పిడిసిఎల్, తిరుపతి వారిపేరున డిడి రూపేనా) చొప్పున చెల్లించి పై వివరించిన కార్యాలయంలో పొందవచ్చును.
3. డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ప్రతిపాదించిన సమగ్ర ఆదాయ అవశ్యకత ప్రతిపాదనల (ఎ.ఆర్.ఆర్)పై అభిప్రాయాలు/సూచనలు/అభ్యంతరాలు ఏవైనా ఉన్నయెడల వాటిని సంబంధిత ఆధారములతో జతపరచి డిసెంబర్ 31వ తేది.2016. సా॥5.00 గం॥ల లోపుగా అందే విధంగా రిజిష్టర్ పోస్ట్ ద్వారా లేదా వ్యక్తిగతంగా గాని సదరు అభ్యంతరాల ప్రతులను ఎపియస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని **చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్) "సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎపియస్‌పిడిసిఎల్)"** ప్రధాన కార్యాలయం, **డోర్ నెం.19-13-65/ఎ, శ్రీనివాసపురం, తిరుచానూర్ రోడ్డు, తిరుపతి- 517503** గారికి పంపుతూ, అట్లు పంపిన వాటి నకలును మరియు ప్రతిని పంపిన బుజువును కమీషన్ సెక్రటరీ, ఎపిఈఆర్‌సికి పైన తెలిపిన చిరునామాకు పంపగలరు. సదరు అభిప్రాయాలు/అభ్యంతరాలు/సలహాలు నివేదికలు నివేదించు వారి సంతకం (లు) పూర్తి పేరు (లు) మరియు పోస్టల్ చిరునామా (లు) పొందుపరచవలెను. ఏదైనా సంస్థ లేదా ఏదైనా వినియోగదారుల కేటగిరి తరుపున అభిప్రాయాలు / అభ్యంతరాలు లేదా సూచనలు ఇవ్వదలచినచో ఆ విషయం కూడా నివేదికలో స్పష్టీకరించవలెను. తమ వాదనలను గాని/అభిప్రాయాలు గాని / అభ్యంతరాలను గాని వ్యక్తి గతంగా విన్నవించుకోదలచుకుంటే ప్రత్యేకంగా పేర్కొనవలెను. అభిప్రాయాలు / అభ్యంతరాలు/ సలహాల వివరాలను ఈ క్రింద తెలుపబడిన పట్టికలో పొందుపరచి జతపరచవలెను.

| అభ్యంతర దారుని పేరు & పూర్తి చిరునామా | అభిప్రాయాలు/ అభ్యంతరాలు/ సలహాల సంక్షిప్త వివరాలు | ఎపియస్‌పిడిసిఎల్ ప్రతిపాదనల మీద అభ్యంతరాలు | ఎపియస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంనకు అభ్యంతర ప్రతిని పంపిన బుజువును జతపరచడ మైనది (అవును/కాదు) | అభ్యంతరదారు వ్యక్తిగతంగా విన్నవించదల్చు కున్నారా (అవును/కాదు) |
|---|---|---|---|---|

4. **2017-18 ఆర్థిక సంవత్సరమునకు వినియోగదారులకు రిటైల్ పంపిణీ కోసం ప్రతిపాదించిన ఎఆర్ఆర్ ఈ క్రింది షెడ్యూల్‌లో పొందుపరచడమైనది.**

| క్రమ సంఖ్య | వివరాలు | 2017 -18 (అంచనాలు) (రూ॥కోట్లు) |
|---|---|---|
| 1 | ట్రాన్స్ మిషన్ ఖర్చు | 846.14 |
| 2 | ఎస్.ఎల్.డి.సి.ఖర్చు | 24.90 |
| 3 | పంపిణీ ఖర్చు | 2,541.10 |
| 4 | పి.జి.సి.ఐ.ఎల్.ఖర్చు | 255.43 |
| 5 | యు.ఎల్.డి.సి.ఛార్జీలు | 11.75 |
| **6** | **నెట్‌వర్క్ మరియు ఎస్.ఎల్.డి.సి.వ్యయం (1+2+3+4+5)** | **3679.32** |
| 7 | విద్యుత్ కొనుగోలు ఖర్చు | 15,596.33 |
| 8 | వినియోగదారుల ధరావత్తు మీద వడ్డీ | 218.47 |
| 9 | రిటైలు సరఫరా వ్యాపారంలో సరఫరా మార్జిన్ | 12.79 |
| 10 | ఇతర ఖర్చులు | 81.33 |
| **11** | **సరఫరా వ్యయం (7+8+9+10)** | **15908.93** |
| **12** | **సమగ్ర ఆదాయ అవశ్యకత (6+11)** | **19,588.25** |
| **13** | **మొత్తం రాబడి (14+15)** | **13,997.99** |
| 14 | ప్రస్తుత ధరల వద్ద రాబడి (ప్రోత్సాహకాలను తీసివేయగా) | 13,897.20 |
| 15 | ఇతరత్రా రాబడి | 100.79 |
| **16** | **ప్రస్తుత ధరల వద్ద రాబడి లోటు (-) (13-12)** | **- 5,590.26** |

5. ఈ ప్రకటనకు ప్రతిస్పందనగా వచ్చిన అభిప్రాయాలు / అభ్యంతరాలు /సలహాలు పరిశీలించిన పిమ్మట వాటిలో యోగ్యంగా పరిగణించినట్టి అభ్యంతరదారులను కమీషన్ వారు బహిరంగ విచారణ నిమిత్తమై ప్రకటించబోయే తేదీలలో ఆహ్వానించబడతారు.

**తేది : 06-12-2016**
**స్థలం : తిరుపతి**

**చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్**
**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్**

## ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎపిఈపిడిసిఎల్)

### బహిరంగ ప్రకటన

1. ఇందుమూలంగా ఎపిఈపిడిసిఎల్ పరిధిలోని యావన్మందికి తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ యాజమాన్యంలోని డిస్ట్రిబ్యూషన్ మరియు రిటైల్ సప్లయి లైసెన్స్ నెం.12/2000 కలిగి ఉన్న పంపిణీ సంస్థ **"ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎపిఈపిడిసిఎల్)"**, 2017-18 ఆ॥సం॥రానికి రిటైల్ సప్లయి వ్యాపారమునకు గాను సమగ్ర ఆదాయ అవశ్యకత ప్రతిపాదనలను (ఎ.ఆర్.ఆర్)ను తేది.30.11.2016న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ (ఎపిఈఆర్‌సి)వారికి సమర్పించడమైనది. ఈ ప్రతిపాదనలను గౌరవనీయులైన కమీషను వారిచే ఓ.పి.నెం. 29/2016గా నమోదు చేయబడినది.
2. పైన 1వ పేరాలో పేర్కొన్న ప్రతిపాదనల ప్రతులు **చీఫ్ జనరల్ మేనేజర్ (ప్లానింగ్, పిపిఎ&ఆర్.ఎ) "ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎపిఈపిడిసిఎల్)", ప్రధాన కార్యాలయం, పి&టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013 మరియు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం మరియు ఏలూరు సర్కిల్‌లో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం** వద్ద లభ్యమవుతాయి. ఆసక్తి గల వారు ఈ ఎ.ఆర్.ఆర్ ప్రతిపాదనలను కార్యాలయ పనివేళలలో ఉచితంగా పరిశీలించవచ్చు. ఈ ప్రతిపాదనలు డిస్ట్రిబ్యూషన్ కంపెనీ వారి వెబ్‌సైట్ **www.apeasternpower.com** లో లభించును మరియు వీటిని **www.aperc.gov.in** వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చును. ప్రచురించబడిన తేదీ నుండి ప్రతి కాపీ ఒక్కొంటికి రూ.100/- (వ్యక్తిగతంగా నగదు రూపేనా లేదా పే ఆఫీసర్, ఎపిఈపిడిసిఎల్, విశాఖపట్నం వారి పేరున డిడి రూపేనా) చెల్లించిన మీదట ఈ ప్రతిపాదనలను పైన తెలిపిన కార్యాలయాల నుండి పొందవచ్చును. ఈ ఎ.ఆర్.ఆర్ ప్రతిపాదనల యొక్క సంక్షిప్త సమాచారం ప్రతులను ఇంగ్లీష్‌లో లేదా తెలుగులో ప్రతి ఒక్కొంటికి రూ.10/- (వ్యక్తిగతంగా నగదు రూపేనా లేదా పే ఆఫీసర్, ఎపిఈపిడిసిఎల్, విశాఖపట్నం వారి పేరున డిడి రూపేనా) చొప్పున చెల్లించి పై వివరించిన కార్యాలయంలో పొందవచ్చును.
3. డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ప్రతిపాదించిన సమగ్ర ఆదాయ అవశ్యకత ప్రతిపాదనల (ఎ.ఆర్.ఆర్)పై అభిప్రాయాలు/సూచనలు/అభ్యంతరాలు ఏవైనా ఉన్నయెడల వాటిని సంబంధిత ఆధారములతో జతపరచి డిసెంబర్ 31వ తేదీ.2016 సా॥5.00 గం॥ల లోపుగా అందే విధంగా రిజిష్టర్ పోస్ట్ ద్వారా లేదా వ్యక్తిగతంగా గాని సదరు అభ్యంతరాల ప్రతులను ఎపిఈపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని **చీఫ్ జనరల్ మేనేజర్ (ప్లానింగ్, పిపిఎ & ఆర్.ఎ) "ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎపిఈపిడిసిఎల్)", ప్రధాన కార్యాలయం, పి&టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013** గారికి పంపుతూ, అట్లు పంపిన వాటి నకలును మరియు ప్రతిని పంపిన బుజువును కమీషన్ సెక్రటరీ, ఎపిఈఆర్‌సికి పైన తెలిపిన చిరునామాకు పంపగలరు. సదరు అభిప్రాయాలు/అభ్యంతరాలు/ సలహాలు నివేదికలు నివేదించు వారి సంతకం (లు) పూర్తి పేరు (లు) మరియు పోస్టల్ చిరునామా (లు) పొందుపరచవలెను. ఏదైనా సంస్థ లేదా ఏదైనా వినియోగదారుల కేటగిరి తరుపున అభిప్రాయాలు లేదా అభ్యంతరాలు లేదా సూచనలు ఇవ్వదలచినచో ఆ విషయం కూడా నివేదికలో స్పష్టీకరించవలెను. తమ వాదనలను గాని/ అభిప్రాయాలు గాని / అభ్యంతరాలను గాని వ్యక్తి గతంగా విన్నవించుకోదలచుకుంటే ప్రత్యేకంగా పేర్కొనవలెను. అభిప్రాయాలు / అభ్యంతరాలు/ సలహాల వివరాలను ఈ క్రింద తెలుపబడిన పట్టికలో పొందుపరచి జతపరచవలెను.

| అభ్యంతర దారుని పేరు & పూర్తి చిరునామా | అభిప్రాయాలు/ అభ్యంతరాలు/ సలహాల సంక్షిప్త వివరాలు | ఎపిఈపిడిసిఎల్ ప్రతిపాదనల మీద అభ్యంతరాలు | ఎపిఈపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంనకు అభ్యంతర ప్రతిని పంపిన బుజువును జతపరచడ మైనది (అవును/కాదు) | అభ్యంతరదారు వ్యక్తిగతంగా విన్నవించదల్చు కున్నారా (అవును/కాదు) |
|---|---|---|---|---|

4. **2017-18 ఆర్థిక సంవత్సరమునకు వినియోగదారులకు రిటైల్ పంపిణీ కోసం ప్రతిపాదించిన ఎఆర్ఆర్ ఈ క్రింది షెడ్యూల్‌లో పొందుపరచడమైనది.**

| క్రమ సంఖ్య | వివరాలు | 2017 -18 (అంచనాలు) (రూ॥కోట్లు) |
|---|---|---|
| 1 | ట్రాన్స్ మిషన్ ఖర్చు | 441.12 |
| 2 | ఎస్.ఎల్.డి.సి.ఖర్చు | 12.98 |
| 3 | పంపిణీ ఖర్చు | 1,522.94 |
| 4 | పి.జి.సి.ఐ.ఎల్.ఖర్చు | 144.31 |
| 5 | యు.ఎల్.డి.సి.ఛార్జీలు | 3.09 |
| **6** | **నెట్‌వర్క్ మరియు ఎస్.ఎల్.డి.సి.వ్యయం (1+2+3+4+5)** | **2124.44** |
| 7 | విద్యుత్ కొనుగోలు ఖర్చు | 8,194.15 |
| 8 | వినియోగదారుల ధరావత్తు మీద వడ్డీ | 99.09 |
| 9 | రిటైలు సరఫరా వ్యాపారంలో సరఫరా మార్జిన్ | 5.72 |
| 10 | ఇతర ఖర్చులు | 57.58 |
| **11** | **సరఫరా వ్యయం (7+8+9+10)** | **8356.54** |
| **12** | **సమగ్ర ఆదాయ అవశ్యకత (6+11)** | **10,480.98** |
| **13** | **మొత్తం రాబడి (14+15)** | **8,893.57** |
| 14 | ప్రస్తుత ధరల వద్ద రాబడి (ప్రోత్సాహకాలను తీసివేయగా) | 8,779.31 |
| 15 | ఇతరత్రా రాబడి | 114.26 |
| **16** | **ప్రస్తుత ధరల వద్ద రాబడి లోటు (-) (13-12)** | **- 1,587.41** |

5. ఈ ప్రకటనకు ప్రతిస్పందనగా వచ్చిన అభిప్రాయాలు / అభ్యంతరాలు /సలహాలు పరిశీలించిన పిమ్మట వాటిలో యోగ్యంగా పరిగణించినట్టి అభ్యంతరదారులను కమీషన్ వారు బహిరంగ విచారణ నిమిత్తమై ప్రకటించబోయే తేదీలలో ఆహ్వానించబడతారు.

**తేది : 06-12-2016**
**స్థలం : విశాఖపట్నం**

**చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్**
**ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్**